# ఒక్క వలలో వేల చేపలు!

ఎరవేసి చేప పట్టడం మామూలే. వల పన్ని మూటగట్టడమూ తెలిసిందే. కానీ ఇది అలాంటిలాంటి ఎర కాదు. సాదాసీదా వలా కాదు. ఒక్క దెబ్బ కు రెండు పిట్టలు అన్నట్టు... ఒక్క వలకు వేల చేపలు పడే టెక్నిక్. పేడ పురుగులు, రెక్కల చీమల్లాగే సార్డిన్‌లాంటి కొన్ని రకాల చేపలూ రాత్రిపూట వెలుగుకి ఆకర్షితమవుతాయి. ఆ స్వభావాన్ని అదనుగా తీసుకుని సల్ఫ్యూరిక్ మంటతో కొందరు ఇలా చేపలు పడుతున్నారు. తైవాన్ దేశంలో ఇది సంప్రదాయ వేట పద్ధతి. ఒక్కరాత్రిలో రెండు మూడు టన్నుల దాకా చేపలు దొరుకుతాయట. తైవాన్‌లోని తేపే నగరంలో తీసిన చిత్రమిది!

